# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 సోమవారం 24 ఫిబ్రవరి 2025

DIGITAL EDITION









# బంగారు గోపురం

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టకు వెళ్లారు. బంగారు గోపురాన్ని ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేకంలో రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.సర్వతాపడం కోసం దాదాపు ఎనభై కోట్లు వ్యయంచేశారు.దాతల నుంచి సేకరించిన బంగారంతో ఈ బంగారు తాపడాన్ని చేయించారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో...రాష్ట్రంలోనే అది ఎత్తయిన ప్రథమ సర్వ తాపడ గోపురం ఇదేనని ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు యాదగిరిగుట్టకు చేరుకున్నారు. అయితే రేవంత్ రెడ్డి రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కానీ భక్తులు ఇబ్బందులు పడకుండా దర్శనాల విషయంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి..!



ప్రజా గొంతుక డెస్క్ ఆప్ఆద్మీ పార్టీ నాయకురాలు, మాజీ సీఎం అతిషఇ ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఒక మహిళా ఎంపిక కావడం ఇదే మొదటిసారి. ఆదివారం ఆప్ శాసనసభ పక్ష సమావేశం జరిగింది. 22 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకురాలుగా అతిషి పేరును ఎమ్మెల్యే సంజీవ్ ఝా ప్రతిపాదించారు.ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను ఎదుర్కొవడానికి బలమైన మహిళా నేతగా అతిషిని పేర్కొన్నారు. దీంతో ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమెను ఎన్నుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలుగా తనను ఎన్నుకోవడం పట్ల అతిషి హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ అంగన్వాడీల్లో 14,236 ఖాళీలు

### ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో 14,236 పోస్టుల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. వీటిలో అంగన్వాడీ టీచర్ పోస్టులు 6,399 కాగా, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి.భారీ నోటిఫికేషన్ పై మంత్రి సీతక్క శనివారం సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జిల్లాల వారీగా కలెక్టర్లు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో భారీగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారం, చిన్నపిల్లకు ప్రీప్రైమరీ విద్యను అందించేందుకు అంగన్వాడీ టీచర్, సహాయకుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది.




# రేవంత్‌రెడ్డికి బీజేపీ రక్షణ కవచం



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డిని బీజేపీ కాపాడుతోందంటూ హాట్ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రేవంత్ రెడ్డికి బిజెపి రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు.అమృత్ టెండర్ల స్కామ్ నుంచి మొదలుకొని సివిల్ సప్లైస్ స్కామ్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి స్కామ్ లకు పాల్పడుతున్నా రేవంత్‌ను కాపాడుతూ వస్తున్నారని ఆరోపించారు కేటీఆర్.సాక్ష్యాధారాలతో సహా అనేకసార్లు కేంద్రానికి ఫిర్యాదు చేసినా మౌనం వహిస్తున్నారన్నారు. గతంలో కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం.. మొన్న సుంకిశాల ప్రమాదంపై కానీ, ఎస్ ఎల్ బి సిటన్నెల్ ప్రమాదంపై స్పందించడం లేదని ఆరోపించారు. సరైన సమయంలో రేవంత్ బిజెపిలో చేరతానని హామీ ఇవ్వడం వల్లనే కేంద్రం ఆయనను కాపాడుతుందనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు కేటీఆర్.

## సిద్ధిపేటలో ఫ్రీ చికెన్ మేళా !

ప్రజా గొంతుక డెస్క్ సిద్ధిపేటలో కూడా ఫ్రీ చికెన్ మేళా ప్రారంభం అయింది. బర్డ్ ఫ్లూ దెబ్బకు చికెన్, గుడ్ల అమ్మకాలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో.. ప్రజల్లో భయం పోగొట్టేందుకు ఫ్రీ చికెన్ మేళా నిర్వహించారు పౌల్ట్రీ యజమానులు.ఇందులో భాగంగానే%%% ఇవాళ తెలంగాణలోని సిద్ధిపేటలో కూడా ఫ్రీ చికెన్ మేళా ప్రారంభం అయింది.ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రధాన ఏరియాల్లో ఫ్రీ చికెన్ పంపిణీ చేస్తున్నారు. ఈ రోజు సిద్ధిపేటలో కూడా ఫ్రీ చికెన్ మేళా నిర్వహించడంతో ఎగబడ్డారు ప్రజలు. వందల సంఖ్యలో తరలిరావడంతో.. 200 కిలోల చికెన్ ఫ్రై, 2000 గుడ్లు ఖతం అయ్యాయి.




# రాష్ట్ర రైతాంగాన్ని
# ఎర్రబంగారం ఏడిపిస్తోంది..

ప్రజా గొంతుక డెస్క్ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తాజాగా ట్వీట్ చేశారు. 'రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది.మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. పెట్టుబడి మందం రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతుంటే.. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్ళలో కారం కొడుతుంది.మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్దరించినట్లు కూటమి ప్రభుత్వం గఫ్ఫాలు కొడుతుంది. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారు. నిజంగా రాష్ట్ర రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస ధర రూ.26 వేలుగా ప్రకటించాలి. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా ధరల స్థిరీకరణ నిధి వెంటనే అమలు చేయాలి. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.



# కోణార్క్ ఎక్స్ప్రెస్ లో గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావ




ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఖమ్మం జిల్లా అధికారి జి.నాగేందర్ రెడ్డి ఆదేశాలతో మధిర ఎక్సైజ్ సిఐ జె. రామ్మూర్తి ఆధ్వర్యంలో భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్లో తనిఖీలు చేపట్టగా ట్రైన్లో రెండు బ్యాగులు అనుమానస్పదంగా కనిపించగా అట్టి బ్యాగులను తెరిచి చూడగా అందులో ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించినారు.అట్టి గంజాయి సుమారు( 8 )కిలోలుగా ఉన్నది .తదుపరి అట్టి గంజాయిని మధిర ఎక్స్ఛేంజ్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ తెలిపారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిఐ జె.రామ్మూర్తి ఎస్సై జనార్ధన్ రెడ్డి సిబ్బంది రజాలి,రియాజ్ , ముస్తఫా నాగరాజు పాల్గొన్నారు.మధిర ఎక్సైజ్ పరిధిలో నాటు సారా మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పూల రవీందర్ ను గెలిపించాలి

తీన్మార్ మల్లన్న టీం మధిరనియోజక వర్గ ఇన్చార్జి కాశీబోయిన అయ్యప్ప.
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం మధిర ఇన్చార్జి కాశీ బోయిన అయ్యప్ప అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని చిలుకూరు దెందుకూరు అత్కూరు బయ్యారం గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయాలను కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీటీవో పిఆర్టీయు ఇంటర్ జేఏసీ, టీఎంఎస్టి, టిజిసిజిటిఏ, టిజి సిటిఏ ఉపాధ్యాయ, అధ్యాపక, ఆచార్య సంఘాలు బలపరిచిన మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి పెద్దప్రోలు కోటేశ్వరరావు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెండే శ్రీనివాస్ యాదవ్ అనారోగ్యంతో మృతి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్లిపాకల ప్రాజెక్టు డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ గారు అనారోగ్యం తొ నిన్న మరణించిన్నారు
ఈరోజు వారి స్వగృహం పెండ్లి పాకల లో వారి మృత దేహానికి పూల మాలతో నివాళులు అర్పించిన టీపీసీసీ పార్లమెంట్ కోఆర్డినేటర్ యం.ఏ. సిరాజ్ ఖాన్. వారితో పాటు మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ గారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ గారు. చెన్నంనేని పల్లి సర్పంచ్ మైనంపాటి వెంకట్ రెడ్డి గారు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

పాల్గొన్న పార్టీ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్
ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23,కొండమల్లేపల్లి





దేవరకొండ పట్టణం లో అఖిల భారత బంజారా సంఘం ఆద్వర్యం లో స్థానిక బంజారా భవన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న %దీ=వా%. పార్టీ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం బంజారా సంఘం ఆద్వర్యంలో బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బంజారా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ , ఎంపీడీఓ డానియల్ , %వీ=వా% సంతోష్ కిరణ్ , మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, కొర్ర పాండు నాయక్ , పాపా నాయక్ , లక్పతి నాయక్ , పాండు నాయక్ , కొర్ర శంకర్ నాయక్ , చందర్ నాయక్ , నాగేశ్వర్ నాయక్ , ధరంసింగ్ , గోపాల్ సింగ్ , విజయ్ , వెంకట్రామ్ నాయక్ , బాలాజీ నాయక్ , పంతులాల్ నాయక్ , కేతావత్ హరిలాల్ నాయక్ చందర్ , కొర్ర రవి , గణేష్ నాయక్ , మీసేవ రమేష్ , రామకోటి నాయక్ , చంద్రబాబు ,నేనావత్ జైపాల్ నాయక్ , సాయి రాథోడ్ , జయరాం , నేనావత్ నాగార్జున , సుబ్బు , బంజర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

పెద్దపులి నాగారం గ్రామంలో... ఆదర్శంగా నిలుస్తున్న మహిళలు లహరి బోటిక్ ప్రారంభం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... లహరి బ్యూటిషన్ ప్రారంభించడం జరిగింది. ఇక్కడ మగ్గం వర్క్, లేడీస్ ఎంపోరియం, సారీస్ మరియు మ్యాచింగ్ సెంటర్, అన్ని రకముల ఫ్యాన్సీ డ్రెస్సెస్, అతి తక్కువ ధరలో చీరలు లభించును, అడ్రస్ పెద్దపులి నాగారం గ్రామంలో... కోట మైసమ్మ అమ్మవారి గుడి వెనకాల ఈ యొక్క. లహరి బ్యూటిషన్ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో... మేనేజ్మెంట్. విజయరామ భద్రం మాజీ వార్డ్ సభ్యులు గణపురం మహేందర్ ముదిరాజ్, కుండే.కుమార్, బూరుల నవీన్ కుమార్, లక్ష్మణ్, శ్రీకాంత్, రాజు, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి విజయ రామ భద్రం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# పట్టుదలతో కష్టపడి చదివి ఐపీఎస్ సాధించా!

ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




చదువుకు మించిన సంపద లేదు అరమార్కుతో మూడుసార్లు ఐపీఎస్ కి దూరమయ్యా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివితే ఏదైనా సాధించవచ్చు యువత సోషల్ మీడియాకు బానిస కావొద్దు ట్రైనీ ఐపీఎస్ అధికారి రుత్విక్ సాయిఅరమార్కుతో మూడుసార్లు ఐపీఎస్ కి దూరమయ్యా. విద్యార్థులు చదువుని నిర్లక్ష్యం చేయొద్దు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి రుత్విక్ సాయి కొట్టే అన్నారు. విజ్ఞానానికి మించిన సంపద లేదని, చదువు పేదరికానికి అడ్డు కాదని, కృషి, పట్టుదల ఉంటే కచ్చితంగా ఏదైనా సాధించవచ్చు అని ఆయన తెలిపారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన వివిధ అంశాలపై మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడారు.: మీ కుటుంబ నేపథ్యం ఏంటి?రుత్విక్: మాది వరంగల్ పట్టణంలో మధ్య తరగతి కుటుంబం. మా నాన్న రాధాకృష్ణ లైబ్రరీయన్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. నాకు ఒక అక్క ఉన్నారు. ఆమె జనరల్ మెడిసిన్ చేశారు. మా అమ్మ గృహిణిగా ఉన్నారు. ఇటీవల నాకు వివాహమైంది. నా భార్య సోనాక్షి. హైదరాబాద్ ఈ.వై. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు.: విద్యాభ్యాసం ఎక్కడ కొనసాగింది. రిత్విక్: విద్యాభ్యాసం హైదరాబాద్లో కొనసాగింది. ఢిల్లీలో బీటెక్ పూర్తి చేశాను. అనంతరం సివిల్స్ కు శిక్షణ తీసుకొని ఐపీఎస్ సాధించాను.: సివిల్ సర్వీస్ లోకి రావాలని ఎందుకు అనుకున్నారు. రుత్విక్: వరంగల్లో మా ఇంటి పక్కనే పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఉన్నాయి. అక్కడ పోలీసులు అనుసరిస్తున్న క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలు నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా మా తాత, బంధువులు కూడా పోలీస్ శాఖలో పనిచేశారు. వీటితోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే సివిల్ సర్వీస్ ద్వారానే సాధ్యం అవుతుందని ఆలోచించి, సివిల్స్ రాసి ఐపీఎస్ ను సాధించాను.ఒకే విడతలో ఐపీఎస్ సాధించారా?రుత్విక్: సివిల్ సర్వీస్ నాలుగోసారి రాసి ఐపీఎస్ సాధించా. మూడుసార్లు అర మార్కు తేడాతో ఐపీఎస్ చేజారిపోయింది. అయినా కూడా ఆత్మవిశ్వాసాన్ని చేజారిపోకుండా నాలుగో సారి మరింత పట్టుదలతో చదివి ఐపీఎస్ సాధించాను. తన తల్లిదండ్రులు సహకారం మిత్రుల సూచనలు సలహాలతో ఐపీఎస్ సాధించా. లి: విద్యార్థులకు, యువతకి మీరు ఇచ్చే సూచనలు ఏంటి?విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకున్నప్పుడు తప్పనిసరిగా ఉన్నత స్థానానికి చేరుకుంటారు. అర మార్కుతో జీవితం తారుమారవుతుంది. సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. ఇప్పటి యువతలో కష్టపడే తత్వం తగ్గిపోయింది. ఎక్కువగా సోషల్ మీడియాకు బానిస అవుతున్నారు. దీనివల్ల చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. యువత, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కంటే చెడుకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల యువత ఉజ్వల భవిష్యత్తుకు దూరం అవుతుంది. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు కుటుంబ వ్యవస్థ సమాజం గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడు అద్భుతమైన సమాజాన్ని సృష్టించడం సాధ్యమవుతుందన్నారు. యువత విద్యార్థులు ఆ దిశగా ప్రయాణం చేయాలని ఆయన ఆంధ్రప్రభ ద్వారా యువత సూచించారు.

# మోక్షితకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆశీస్సులు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా సిద్ధపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యువ నాయకులు జంబరి కుమార్-రజిత దంపతుల కుమార్తె మోక్షిత తన మొదటి పుట్టినరోజును కుటుంబ సభ్యుల సమక్షంలో హార్షోల్లాసంగా జరుపుకుంది.ఈ సందర్భంగా,బిఆర్ఎస్ యువ నాయకులు జంబరి కుమార్-రజిత దంపతులు చిన్నారి మోక్షితతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్కను కలుసుకున్నారు.ఆమె చిన్నారిని ఎత్తుకొని,ప్రత్యేకంగా కేక్ తెప్పించి కట్ చేయించి, మోక్షితను తినిపించి,తన శుభాశీస్సులు అందజేశారు.ఈ ప్రత్యేక వేడుకలో కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువులు పాల్గొని మోక్షితకు ఆశీస్సులు అందజేశారు.

# మహేశ్వరం పోలీస్ సిబ్బందికి.... హ్యాట్సాఫ్

కందుకూరులో రాయవలసిన గురుకుల పాఠశాలలో... ఎగ్జామ్ ఉండగా.. మహేశ్వరం వచ్చిన రక్షిక అనే అమ్మాయి
మహేశ్వరం పీటర్ మొబైల్ 2 పోలీస్ సిబ్బంది బందోబస్తులో ఉన్న పిసి వెంకటేష్, డ్రైవర్ పిసి మహేందర్,
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పోలీస్ సిబ్బంది. తక్షమే స్పందించి. మహేశ్వరం పీటర్ మొబైల్ 2 పోలీస్ వాహనంలో మన్సాన్పల్లిలో గురుకుల పరీక్ష బందోబస్తు ఏర్పాటు ఉన్న పోలీస్ సిబ్బంది. ఒక విద్యార్థి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు వచ్చాడు. రిక్షిక అనే అమ్మాయి తన పరీక్ష రాయడానికి మహేశ్వరం గురుకుల పాఠశాలకు వచ్చింది. అయితే, ఆమె కందుకూరు మండలంలోని ఎన్ఆర్ఐ కళాశాల కేంద్రం కావడంతో, ఆ సమయంలో ఆమె తల్లి మాత్రమే అక్కడ ఉంది. ఆ సమయంలో వాళ్లకి వెళ్ళడానికి ఏమీ లేకపోవడంతో, మహేశ్వరం పెట్రోలింగ్ వెహికల్ లో పిసీ వెంకటేష్, డ్రైవర్ పిసి మహేందర్ ఆమెను పోలీసు వాహనంలో 10:40 కందుకూరు ఎన్ఆర్ఐ కళాశాలకు తీసుకెళ్లి 10:55 గంటలకు కందుకూరు పరీక్ష కేంద్రంలో వదిలిపెట్టి రావడం జరిగింది పోలీస్ సిబ్బందికి కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.





# పలు వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన నర్సంపేట మాజీ శాసన సభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 23 ఫిబ్రవరి 2025.

1) లిచెన్నారావుపేట మండలం తోపనగడ్డ తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రూప్ సింగ్ – రంగమ్మ గార్ల కుమార్తె సంధ్య – ప్రవీణ్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి నెక్కొండ మండల చంద్రుగొండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎగ్గడి రమేష్ – రజిత గార్ల కుమార్తె అంజలి – శ్రీకాంత్ వర్మ గార్ల వివాహం నెక్కొండలోని మహేశ్వర గార్డెన్స్ లో జరగగా వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు, చెన్నరావు పేట మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.లి






# కాడిగళ్ల రాజు వివాహ మహోత్సవంలో

## కాంగ్రెస్ సీనియర్ నేత దీప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో కాడిగళ్ల రాజు వివాహ మహోత్సవం వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డి హాజరై, నవదంపతులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు అందించారు.అదేవిధంగా,కోళ్ల పడకల్ గ్రామంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెళ్లికొడుకు మరియు పెళ్లికూతురును ఆశీర్వదించారు.ఈ వేడుకలో సిహెచ్ ప్రవీణ్,అనంతరెడ్డి,భాస్కర్,నాగుల సత్యం, సిహెచ్ జంగయ్య,జాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 23 ఫిబ్రవరి 2025.



నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి కుమార్-సునీత దంపతుల కూతురు వివాహం గిర్ని బావి %+=దీ% ఫంక్షన్ హాల్లో మానస-అఖిల్ కుమార్ లా వివాహ వేడుకలు జరగగా ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు అండగా ఉంటాను.. .గణపురం మహేందర్ ముదిరాజ్

వివాహాన్నికి 5011/- రూపాయల ఆర్థిక సహాయం ఎవరు ఏఆపదలోఉన్న... నా తలుపు తడితే చాలు నేను ముందుంటా గణపురం.మహేందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన... నేడు కీర్తిశేషులు... సాకలి. బాబు తల్లి బాలమణి కూతురు పెళ్లి కావున ఆర్థిక సహాయంగా...5011/- రూపాయలను ఆర్థిక సహాయం అందజేశాను ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని గణపురం మహేందర్ ముదిరాజ్ తెలియజేశారు

# ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు: కెఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రాష్ట్ర వ్యాప్తంగా సక్సెస్ అయిన కులగణన ఆధారంగా ప్రతీ పేదవాడికి, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం బాధ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులను కోరారు. ప్రతీ కాలనీ, పల్లెల్లో పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని తన వ్యక్తిగత సిబ్బందిని కేఎల్ఆర్ ఆదేశించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తిరుగులేని ఆధిపత్యాన్ని చూపనుందన్నారు.ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా గ్రామ, బూత్ స్థాయి నాయకులు కృషి చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. త్వరలో నియోజకవర్గం మొత్తం మీటింగ్లు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చెబుతామన్నారు కిచ్చెన్నగారు.

# రేఖ గుప్తా నాయకత్వంలోఢిల్లీమరింతఅభివృద్ధిచెందాలి

మరీదు పరశురాం...... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఢిల్లీ రాజకీయాల్లో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ సం దర్భంగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఆమె తీసుకోనున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాజధానికి కొత్త దిశను చూపనున్నాయని భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల ఓ బి సి అధ్యక్షులు మరిదు పరుశురాం అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రేఖ గుప్త బిజెపి తరఫున శాలిమార్ బాగ నుంచి శాసనసభకు ఎన్నుకోబడి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగారు. ఆమె అనుభవం, నిబంధత ప్రజల పట్ల ఉన్న నిస్వార్థ సేవా తత్వం ఢిల్లీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించ నున్నాయి. ఢిల్లీ ప్రజలు మరింత సురక్షితమైన సమృద్ధి గల నగరంగా తమ రాజధాని మారాలని ఆశిస్తున్నందుకు ఈ కొత్త నాయకత్వం పటిష్టమైన విధానాలను తీసుకురానుంది. నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం రేఖా గుప్తా తో పాటు ఆరుగురు కొత్త మంత్రులు కూడా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీకి అభివృద్ధిని అం దించడానికి ఈ మంత్రివర్గం పటిష్టంగా పనిచేయనుంది. ఈ సం దర్భంగా రేఖా గుప్తాకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె నాయకత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఉడ్-బాల్ జట్ల ఎంపికలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ఇబ్రహీంపట్నంలో ని స్థానిక నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు తేదీ. 21-02-2025 న, జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి ఉడ్ బాల్ అండర్- 14 బాల - బాలికల క్రీడా పోటీల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగార్జున పాఠశాల కు చెందిన బాలురు - విభాగంలో, ఏ.కెల్విన్, ఎం.వినయ్, కే.భరత, కే. కార్తీక్, ఎస్. ఉపేందర్,కే.వరుణ్ తేజ్,లు తెలంగాణ రాష్ట్ర ఉడ్ బాల్ జట్లకు ఎంపిక అయ్యారు అని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి . ఎండి రహమత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక అయిన క్రీడాకారులు మార్చి నెల తేదీ. 21-03-2025 నుండి తేదీ 26-03-2025 వరకు మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగే 13వ జాతీయస్థాయి ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పాల్గొంటారని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి. ఎం.డి. రహమత్ మరియు తెలంగాణ రాష్ట్ర ఉడ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.ఆదర్శ్ తెలిపారు.




# ప్రజా గొంతు రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.

విలేకరుల సమావేశంలో రేగా సంచలన కామెంట్స్... స్థానిక శాసనసభ్యులు ఇంటిముందు సెంట్రింగ్ లైటింగ్ 11 కోట్లతో నిధులు మంజూరు అయిన అమలు చేయలేని అసమర్థుడు. మొద్దు నిద్రలో ఉన్నాడు. మా నాయకుడు ఆజ్ఞాపిస్తే.. సీతక్క ఎక్కడ పోటీ చేస్తే నేను అక్కడ పోటీ చేస్తా.. రేగా..

# నిరంతర ప్రక్రియగా మారిన అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం చర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 169 వ వారం కార్యక్రమంలో భాగంగా. కీర్తిశేషులు ఇర్ప లాలయ్య.కీర్తిశేషులు ఇర్ప అచ్చమ్మ దంపతుల జ్ఞాపకార్థం., వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ %ఒ% తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 169 వారాలుగా జరుపుతున్న ఈ మహాయజ్ఞం కు సహకరిస్తూన్న దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచితఅరటిపండ్లు పంపిణీ చేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, ప్రతాప్,ఉమ్మలేటి మల్లికార్జునరావు, దొడ్డ ప్రభుదాస్, ధనుకొండ చిన్నారి,వానపల్లి శ్రీను, కొమారి శ్రీను,విశ్వనాథం,ఎర్రయ్య, చింతల రాము,భద్రం,పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దార్థలో ఘనంగా 20 వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( రాజా గొంతుక న్యూస్ ) , 23 ఫిబ్రవరి 2025.

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ( 23 ఫిబ్రవరి 2025 ). 2003-04 పదో తరగతి చదువుకున్న విద్యార్థులు స్నేహితులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా తాము పాఠశాలలో గడిపిన, చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు . ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో కప్పి, షీల్డ్ లతో లతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మోతె ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు రాజోజు రవీందర్, నూనె రాములు, బియ్యాల సతీష్, దూపటి సుధాకర్, యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్, సుభాషిణి, లక్ష్మణ్, నిజాం, కుమారస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, యుగేందర్, సుధాకర్ రావ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# చిన్ననాటి స్నేహితుని కుమార్తె వివాహానికి హాజరైన

ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ వి. విష్ణుబాబు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 23 ఫిబ్రవరి 2025.ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ వి.విష్ణు బాబు ( వరంగల్ జిల్లా , చెన్నారావుపేట మండలం న్యూస్ రిపోర్టర్ ). తన చిన్ననాటి స్నేహితుడైన జాటోతు ఖండియా ( జాటోతు ఖండియా - బుజ్జమ్మ ) కుమార్తె ( శైలజ - బాబు నాయక్ ) వివాహానికి హాజరై , నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పెద్దమ్మ దేవాలయం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ) , 23 ఫిబ్రవరి 2025.

లిచెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కురుమల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో నర్సంపేట గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజా గాంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తేదీ 23,3. 2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామానికి చెందిన సోడే ఆదినారాయణ సుజాత దంపతుల కుమార్తె చిరంజీవి నిహారిక గారి చెవులు కొట్టు వేడుకల్లో పాల్గొని చిన్నారికి అక్షతలు వేసి ఆశీర్వదించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు పాయమే వెంకటేశ్వర్లు గారు. ఈ యొక్క కార్యక్రమానికి అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీను.

తోళ్లెం వారి,ఓని అలంకరణ వేడుకల్లో. పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు గారు.తేదీ 23.2.2025. మణుగూరు మండలం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కూనవరం పంచాయతీ ఎన్టీఆర్ నగర్ కి చెందిన తోలం నాగేశ్వరరావు శ్రీలత దంపతుల కుమార్తెలు హారిక నికిత గారి ఓని అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారికి అక్షంతలు వేసి ఆశీర్వదించిన పి పి నపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీపాయ వెంకటేశ్వర్లు గారు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాడు సబ్ మైనర్ నీటి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం ఆళ్లపాడు సబ్ మైనర్ ను పరిశీలిస్తున్న బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాలి దుర్గారావు ఇటీవల ఆళ్లపాడు గ్రామంలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు సూచన మేరకు మరొక రెండు రోజులపాటు సాగర్ నీటిని ఆలపాడు మైనర్ కి విడుదల చేసేందుకు చర్యలు తీసుకున్నందున కాలవని పరిశీలించడానికి పంట పొలాలని పరిశీలించడానికి బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ బృందం కాల్వ పై పర్యటించడం జరిగింది ఒక్క ఎకరానికి కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఎవరు కంగారు పడవలసిన అవసరం లేదని మరొక రెండు రోజులు నీళ్లు వచ్చే విధంగా అధికారులతో మాట్లాడటం జరిగిందని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్ బోనకల్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు జన ప్రియ కుమార్ గాలి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు నిర్మాణ పనులపై పలు సూచనలు

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు నిర్మాణాలు జరగాలి
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఉదయం వాకింగ్ చేస్తూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. టౌన్ పోర్షన్ లో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నారు. ఈ వెడల్పు భవిష్యత్తు అవసరాలకు పనికొస్తుందా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు పనుల నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.

## దాతృత్వం చాటుకున్న టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ( లారీ డ్రైవర్ ) దేశగోని వెంకటేష్ గౌడ్ కు గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం జరిగింది, విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు తమకు తోచిన సహాయం 55,000/- వేల రూపాయలను వెంకటేష్ కు అందజేయడం జరిగింది, అనంతరం టెన్త్ క్లాస్ 2003-2004 పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దేశగోని వెంకటేష్ మాతోపాటు చదువుకున్న రోజుల్లో చాలా హుషారుగా చలాకిగా అందరితోటి ఉత్సాహంగా ఉండేవాడు.రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంఎ ఖదీర్,చిరంజీవి, లింగస్వామి,రవి,మహేందర్ రెడ్డి,సుధాకర్,రవి, నరేష్,రాజశేఖర్,శ్రీశైలం, నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లిపకాల గ్రామానికి చెందిన పెండ్లిపాకాల ప్రాజెక్టు డైరెక్టర్ మోండే శ్రీను మృతి చాలా బాధాకరం.

టి.పి.సి.సి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.
ప్రజా గొంతుక న్యూస్ఫిబ్రవరి 23, కొండమల్లేపల్లి.



కొండమల్లెపల్లి మండల పరిధిలో పెండ్లిపకాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్లి పాకాల ప్రాజెక్టు డైరెక్టర్ మోండే శ్రీను గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించినా కాంగ్రెస్ నాయకులు టి.పి.సి.సి సభ్యులు పి.ఎ.సి.ఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారి తో మాజీ వైస్ ఎంపీపీ మేకల శ్రీను, బోయేని శేఖర్,పాక అనిల్ మాజీ ఉపసర్పంచ్ వెంకటనర్సింహా మేకల గున్మాల్లి పాక లక్ష్మయ్య, బావ్లా తండా నగేష్ , మేకల నర్సింహా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర ప్రక్రియ గా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు

మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మూడో విడత ఉచిత కంటి వైద్య శిబిరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తాం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన శంకరా కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలకు అపురూపమైన స్పందన వస్తోందని అన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో 324 మందికి కంటి ఆపరేషన్ పూర్తి చేయగా ఈరోజు మరో 152 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు.ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 110 మంది పేషెంట్లను ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాన్ని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి తన భర్త మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన మహిళలను వృద్ధులను ఆప్యాయంగా పలకరించి మీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండల కేంద్రాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు.ఇప్పటివరకు నిర్వహించిన మూడు విడతల ఉచిత కంటి వైద్య శిబిరాలలో 1781 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.

లక్ష్యాలను ఛేదించడానికి స్ఫూర్తిదాయకం శ్రీ చైతన్య విద్యాసంస్థలు. శ్రీ చైతన్య చౌటుప్పల్ వార్షికోత్సవ సంబరాలలో వక్తలు.
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



శ్రీ చైతన్య పాఠశాల చౌటుప్పల్ వారి ఒకటవ వార్షికోత్సవ సంబరాలు శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం ఎంఈఓ ఈ గురువారావు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి. సతీష్ రీజనల్ ఇంచార్జ్ ఎం.వెంకట్ రెడ్డి,రీజినల్ ఇంచార్జ్ ఎన్. రవీందర్ రెడ్డి,దిల్సుక్నగర్ జోన్ హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఏ.రఘువంశీ,దిల్సుక్నగర్ జోన్ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి పి .కామేశ్వరి పాల్గొన్నారు.వేడుకలను పురస్కరించుకొని ఎంఈఓ ఈ గురువారావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతన విద్యా విధానాలను అనుసరిస్తూ విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే దిశలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు భావితరాల సైంటిస్టులకు ఇంజనీర్లకు డాక్టర్లకు మేధావులకు బాటలు వేసిన విద్యాసంస్థ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు 100% హాజరైన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత బాన్స్ డీన్ దుర్గాప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్ ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి మరియు అధ్యాపక బృందం పాల్గొని దిగ్విజయంగా మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

## నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణం ఐ న్యూస్ ఛానల్ పాత్రికేయుడు బొడిగె ప్రభాకర్నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్నీ పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్..

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 23 ఫిబ్రవరి 2025.



యువజన కాంగ్రెస్ నాయకుడు కోల విజయ్ తల్లి గారు కోల రాజమ్మ ఈ రోజు మరణించగా ,ఆమె స్వగృహానికి చేరుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు..అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు....ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్ ,మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేశ్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఈర్యా నాయక్ ,మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య ,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ,బొంత శ్రీను ,జోరు వీరయ్య గౌడ్, జయేందర్ రెడ్డి లక్క రాజు ,జెట్టబోయిన బద్రి, గుగులోత్ నాని ,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

# దోపిడి దొంగల అరెస్టు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ఇటీవల హోల్ సేల్ దుకాణంలో సుమారు రూ. 26 లక్షల విలువ చేసే సిగరెట్ల దొంగతనం జరిగిన విషయం అందరికి తెలిసిందే.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కేసును సవాలుగా తీసుకొని ఇన్వెస్టిగేషన్ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ సతీష్ వివరాలువెల్లడించారు.రాజస్థాన్ కు చెందిన నలుగురు వ్యక్తులు అశోక్,గణపతి,సునీల్,మనీష్ ఈజీ మనీకి అలవాటుపడి దొంగతనానికి పాల్పడ్డారు. అశోక్ అనే వ్యక్తి పాల్వంచ పట్టణంలో గతంలో కిరాణ షాప్ లో పని చేసేవాడు.ఇక్కడి వ్యాపారాలపై అవగాహన ఉండటంతో వారి స్నేహితులకు సమాచారం అందించి వారితో పాటు ఒక వాహనం తీసుకొని ఈనెల 3న తెల్లవారుజామున దొంగతనం చేశారు. సుమారు ఇరవై ఆరు లక్షల విలువచేసే సిగరెట్ల ను తీసుకు వెళ్లి హైదరాబాద్ బోయినపల్లిలో వ్యాపారం చేస్తున్న రాజస్థాన్ కి చెందిన వ్యక్తి గణపతి ప్రజాపతికి విక్రయించారు. అశోక్, మనీష్ సరుకు కొనుగోలు చేసిన గణపతి ప్రజాపతిని అదుపులోకి తీసుకొని విచారించగా పూర్తి వివరాలు వెల్లడించారు.మిగిలిన ఇద్దరిని కూడా త్వరలోనే పట్టుకొని రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐను డీఎస్పీ అభినందించారు.ఈ సమావేశంలో పాల్వంచ రెండవ ఎస్సైరాఘవయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23,కొండమల్లపల్లి.





ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కాంక్షిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ నుకల నరసింహా రెడ్డి గారు ఉపాధ్యాయులను కలిసి వారి యొక్క ఓటు ను బిజెపి మరియు టి.యు.పి.యు.ఎస్. ఉమ్మడి అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కొరడమైనది పులి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపిస్తే ఉపాధ్యాయులకు మెరుగైన పి.ఆర్.సి మరియు పెండింగ్ లో ఉన్న.డి.ఎ నిధుల విడుదల కోసం ప్రభుత్వం మీద కోట్లాడి తీసుకు వస్తారని మాట ఇవ్వడం జరిగింది కావున మరొక సారి ఆలోచించి ఉపాధ్యాయులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి వానం నరేందర్ రెడ్డి , కొండ మల్లేపల్లి మాజీ ఎం.పి.టి.సి చెనగోని శివగౌడ్ బీజేపీ నాయకులు అంజి యాదవ్ మరియు కొండమల్లెపల్లి బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్న కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి

జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ముదాం శ్రీధర్ పటేల్ గర్భిణీకి రక్తదానం చేసిన భరత్ రావు రక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవత్వంతో మరొక మనిషికి రక్తం పంచడమే రక్తదానం కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.




కామారెడ్డి జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పద్మ అనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై బి నెగటివ్లి రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన లిభరత్ రావు సహకారంతో వారికీ కావాల్సిన లిబీ నెగెటివ్. రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ మ్యాన రంజిత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజాగొంతుక న్యూస్ కు స్పందించి తాత్కాలిక రోడ్డు వేయించిన కామారెడ్డి ఎమ్మెల్యే. కె వి ఆర్.

మద్దికుంట. ఇసన్న పల్లి లింక్ రోడ్డు కు ప్రస్తుతం మట్టి పోయడం జరిగింది శివరాత్రి కి మద్దికుంట బుగ్గ దేవుని దగ్గరికి వచ్చే. భక్తులకు తాత్కాలిక ఉపషామానం.




సహకరించిన మద్దికుంట బీజేపీ గ్రామ అధ్యక్షులు. ముత్యాల. రాజు. మరియు కార్యకర్తలు. నాయకులు. గ్రామస్తులు.మద్దికుంట. ఇస్సాన్నపల్లి గ్రామాల లింకు రోడ్డుకు.. మోక్షం లభించింది.కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట ఇస్సన్న పల్లి గ్రామాల రోడ్డు గత కొన్ని రోజులు గా ప్రజాగొంతుక న్యూస్ ప్రజల ఆవేదన ను. పట్టించుకుంది వచ్చేది మహా శివరాత్రి. శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పట్టరాని జనం. ద్విచక్ర వాహనాలపై. గుడి కి వస్తుంటారు. ఈ విషయం పై గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఎన్నో సార్లు. చేపితే కానీ పట్టించు కోలేదు. గ్రామ బీజేపీ నాయకులు కామారెడ్డి ఎమ్మెల్యే కె వి ఆర్. ద్రుష్టి కి తీసుకెళ్లగా. స్పందించి వెంటనే. తాత్కాలిక మట్టి రోడ్డు భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు. భక్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విరబూసిన మోదుగు పువ్వు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




కాల మహిమ ఎప్పుడు ఎలా మారుతుందో ఎవరికి ఎరుక. ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలియదు.తెలుగు కాలమానం ప్రకారము ఉన్న ఆరు ఋతువులలో చివరి ఋతువు శిశిర రుతువు. తెలుగు నెలలో చివరి నుండి రెండో నెల మాఘ మాసం.ఈ శశిర రుతువు మాఘమాసం కాలంలో అడవిలోని చెట్లకు ఆకులు రాలడం సహజం. ఆకులు రాలిపోతూ అడువంతా వెలవెలబోతుంది.చూడటానికి చెట్టుకు ఆకులు లేని రెమ్మలు మాత్రమే కనబడుతుంటాయి. ఈ ప్రకృతిలోనే భిన్నంగా కనబడుతుంది మోదుగు చెట్టు.అన్ని చెట్లు పువ్వులు, ఆకులు లేకుండా మొడుగా కనబడితే మోదుగ చెట్టు మాత్రం ఈ సమాజంలో లేత ఎరుపు వర్ణంలో విరబూసిన పూలతో కనబడుతూ అందంగా, ఆకర్షణీయంగా కనబడుతుంది.ఆడవంతా ఆకులు రాలి వేలవేల పోతున్న సమయంలో మోదుగు చెట్లు పువ్వులు పూసి అడవి అందాలను పులకింప చేస్తుంది.ఎంతైనా మోతుకు చెట్టు ప్రత్యేకతనే వేరబ్బా అంటున్నారు పల్లె ప్రజలు... ఘంటసాల పెంటయ్య ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి, చౌడాపూర్ మండలం,వికారాబాద్ జిల్లా,చరవాణి : 9704869335.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తదానం...

8 వ సారి రక్తదానం చేసిన అంకం బాలకిషన్.. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో టేక్రియాల్ గ్రామానికి చెందిన లక్ష్మీ కి గుండె ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 8వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతములో గర్భిణీ మహిళలకు,తలసేమియా చిన్నారుల కోసం రక్తదాత బాలకిషన్ రక్తదానం చేయడం జరిగిందనీ,నిస్వార్థ సేవలు రక్తదాతలని అని అన్నారు. సకాలంలో రక్తాన్ని అందజేసిన బాలకిషన్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా వెంకటమ్మ.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23,కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండలానికి చెందిన కంభంపాటి వెంకటమ్మ ను మరొకసారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతరావు నియమిస్తూ నియామక పత్రాలు హైదరాబాద్ గాంధీ భవన్ లో అందజేశారు. కంభంపాటి వెంకటమ్మ గారు తెలంగాణ లో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గడప గడప ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్య%శీ%గ పనిచేసారు. ఈ ఎన్నికకు కృషి చేసిన గోపగాని మాధవి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు

# అండర్ 21 టోర్నమెంట్లో... పెద్దపులి నాగారం టాప్

ముచింతల్ గ్రామంలో... టోర్నమెంట్ క్రీడాకారులను ప్రోత్సహించాలి.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యువకులు.... ముచ్చింతల్ గ్రామంలో... కొద్ది రోజుల నుండి అండర్ 21 టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టోర్నమెంట్లో పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన. యువకులు మొదటి విజేతలుగా.. నిలిచి తమ సత్తా చాటారు.. కెప్టెన్ కుండే పవన్, వైస్ కెప్టెన్ శైబాజ్, టేకుమట్ల విగ్నేష్, మేడిపల్లి శివ, కుమ్మరి మణికంఠ, కొమ్ము. కిషోర్, ప్రణయ్ గౌడ్, ఫయాజ్, కుమ్మరి.భరత్, కుమ్మరి ప్రేమ్, కేతవాత్ సాయి, బండారి పవన్, షేక్ సమీర్, ఫైజల్ విజేతలుగా నిలిచారు. గ్రామస్తులు శు భాకాంక్షలు తెలియజేశారు

# యూత్ కాంగ్రెస్ నాయకుడు సుమంత్ కుటుంబాన్ని పరామర్శించినా ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



ఇటీవల మరణించిన కొలుగూరి సుమంత్ తండ్రి కోలుగురి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రింద మరణించడం జరిగింది యూత్ కాంగ్రెస్ నాయకుడు సుమంత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు భవిష్యత్తులో సుమంత్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రమానంద్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు మాజీ సర్పంచ్ పొన్నం జనార్ధన్ మాదాసి రవి అజ్మీర తిరుపతి బండారి ప్రకాష్ మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కందుకూరులో ఐడిటీవీని ప్రారంభించిన సబితాఇంద్ర రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఐడి టీవీ (ఐడి టీవీ ) న్యూస్ ఛానల్ మహేశ్వరం నియోజకవర్గ కార్యాలయాన్ని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,(ఐడి టీవీ ) అధినేత అంజిబాబు తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- ఐడి టీవీ న్యూస్ ఛానల్ మా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండల కేంద్రంలో ప్రాంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా వ్యవహరించాలన్నారుకార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి గారిని ఓటు అడిగిన ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జఅశోక్సాదుల.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 23:



మెదక్ జిల్లా. శివ్వంపేట మండలంలోని గోమారం, పెద్ద గొట్టిముక్ల, చెన్నాపూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోమారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి గోమారంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్నందున శివ్వంపేట మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ అశోక్ సాదుల కలిసి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని అడగడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రులందరు బీజేపీ బలపరిచిన అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి గారికి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకలి భిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరించిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 23:



మెదక్ జిల్లా.శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి నరసయ్య మనుమరాలు రావెల్లి అనూష,వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల నాయకులు చింత స్వామి మరియు నాయిని దామోదర్ రెడ్డి, పిల్లుట్ల టిఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్ గ్రామ తెరస మాజీ ప్రెసిడెంట్ యాదవ్ సంద్ర డాక్టర్ సుదర్శన్,దాసరి వీరేష్,దాసరి శ్రీకాంత్,డప్పు నర్సింలు, మరియు గ్రామ పెద్దలు ఇంకా పిల్లుట్ల టిఆర్ఎస్ సైన్యం తదితరులు పాల్గొన్నారు.

## లహరి బోటేక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్

పెద్దపులి నాగారం గ్రామంలో... ఆదర్శంగా నిలుస్తున్న మహిళలు తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం:




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... లహరి బ్యూటీషన్ ప్రారంభించడం జరిగింది. ఇక్కడ మగ్గం వర్క్, లేడీస్ ఎంపోరియం, సారీస్ మరియు మ్యాచింగ్ సెంటర్, అన్ని రకముల ఫ్యాన్సీ డ్రెస్సెస్, అతి తక్కువ ధరలో చీరలు లభించును, అడ్రస్ పెద్దపులి నాగారం గ్రామంలో... కోట మైసమ్మ అమ్మవారి గుడి వెనకాల ఈ యొక్క లహరి బ్యూటీషన్ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో... మేనేజ్మెంట్. విజయరామ సాయిభద్రం మరియు కుటుంబ సభ్యులు. ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కాంగ్రెస్ పార్టీ పక్షాన పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట సంగేమ్ గ్రామాలలో పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్టభద్రులుతమ మొదటి ప్రాధాన్యత ఓట్లన్నీ కూడా నరేందర్ రెడ్డికి వేసేలా కృషి చేయాలని జువ్వాడి కృష్ణారావు కోరారు ఈ ఎన్నికల ప్రచారంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ , మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతుగంటి వెంక గౌడ్ పోతుగంటి శంకర్ గౌడ్ నరేష్ రామ చంద్రావు తదితరులు ఉన్నారు

## దేశ వ్యాప్త “ధ్వజ్ వందన్” కార్యక్రమం

సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పొగాకు రమాకాంత్ రావు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



దేశ వ్యాప్త “ధ్వజ్ వందన్”కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యాలయం,ఇందిరా భవన్, గాంధీ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీభవన్ ఇంచార్జ్ బండి సురేందర్, సూర్యాపేట జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి, సేవాదళ్ నాయకులు ఫర్జానా,అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## సంవత్సరీకానికి హాజరైన బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ 8వ డివిజన్ ప్రెసిడెంట్ పులి విక్రమ్ తండ్రి పులి రంగస్వామి సంవత్సరీకానికి హాజరైన వరంగల్ తూర్పు 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మరియు మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ మిత్ర బృందంతో నివాళులు అర్పించారు.




## కలెక్టరేట్ లో ప్రజావాణి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# లేడీ ఎస్సై సంధ్య పై అసత్య ఆరోపణలు తగునా..!

-: సూరంశెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఓ అజ్ఞాతవాసి రాసిన అజ్ఞానపు రాతలు పోలీస్ శాఖ పై మకిలిగా మారాయి...!అధికార పార్టీ నేతలపైనిరాధారమైన ఆరోపణలు అతని మూర?త్వానికి నిదర్శమే..టౌన్ ఎస్ఐ సంధ్య పై రాసినట్లు ఇన్ని అరాచకాలు చేస్తుంటే ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు..!అసత్య కథనం రాసిన వ్యక్తిపై ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోరు..విజయ్ సాధు కాంగ్రెస్ నాయకులు పై నీవు చేసిన ఆరోపణలు నిరూపించేందుకు నువ్వు సిద్ధమా..!డిప్యూటీ సీఎం నియోజకవర్గ కేంద్రంలో ఓ మహిళ ఎస్సై పై ఇన్ని అసత్యపు ఆరోపణలు చేస్తే అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారు..అధికార పార్టీ నాయకులకు రాఖీ కడితే నేరమా..విందులు చిందులు అనేది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కానే కాదు..గత ప్రభుత్వంలో అర్ధరాత్రి ఇసుక అక్రమ దందా జరుగుతుంటే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కలగజేసుకొని మహిళా సంఘాల ద్వారా ఇసుక రవాణా చేపిస్తున్న సంగతి వాస్తవం కాదా..!విజయ్ సాధు వెనుక ఉండి ఈ అసత్యపు రాతలు రాయించిన కనిపించని నాలుగో గుంట నక్క ఎవరు..?? ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ వాస్తవాలు వెలికి తీసి నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మధిర నియోజకవర్గ కేంద్రంలో నిన్న పండగలు, సంబరాలు జరిగాయని నరకాసున్ని బలి జరిగితే ఏ విధంగా సంబరాలు చేసుకున్నారు అనే విధంగా ఒక మహిళ ఎస్సై మధిర నుండి ఖమ్మం కు బదిలీ అయితే ఆ విధంగా సంబరాలు చేసుకున్నారని ఆమెపై అసత్యపు ఆరోపణలు చేస్తూ అధికార పార్టీపై తన వ్యక్తిగత అక్కస్సును వెల్లగెక్కిన అజ్ఞాతవాసి విజయ సాదు నీవు రాసిన మకిలి రాతల్లో వాస్తవాలు ఉంటే కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉంటే నిరూపించేందుకు నువ్వు సిద్ధమా..? నీవు రాసిన రాతల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీగా మేం ఖండిస్తున్నాం.. కొత్త సీసాలో పాత సారాయి” అన్న చందంగా గతంలో కొంతమంది రాసిన అసత్యపు కథనాలనే మళ్లీ నీవు రాసి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయటం నీ మూర?త్వానికి నిదర్శనం. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్ధరాత్రి ఇసుక అక్రమ దందా జరుగుతుంటే దానిని అరికట్టేందుకు మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర నియోజకవర్గం లో మహిళా సంఘాల ద్వారా ఇసుక రవాణా జరుగుతుంటే మీ కంటికి కనిపించట్లేదా.. ఒక సంవత్సర కాలం పాటు మధిర నియోజకవర్గం కేంద్రం లో టౌన్ ఎస్ఐగా సంధ్య గారు పని చేస్తుంటే ఆమె అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ వారి అవినీతిలో కాంగ్రెస్ పార్టీ వారి అండదండలు ఉన్నాయని నిరాధారమైన వార్త రాసి నీ అక్కస్సును ఎల్లగక్కావు. నిజంగా ఎస్సై సంధ్య నీవు ఆరోపించినట్లుగా ఇన్ని అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే సంవత్సర కాలంగా ఆమెపై ఉన్న ఉన్నత అధికారులు మౌనంగా ఎందుకున్నారు. ఎస్సై సంధ్య అవినీతి లో ఉన్నతాధికారులకు కూడా వాటాలు ఉండి ఉన్నాయా..? లేకుంటే ఆ విధంగా అసత్యపు రాతలు రాసిన వ్యక్తిపై పోలీసు శాఖ ఎందుకని చర్యలు తీసుకోవట్లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలకు అన్నాచెల్లెళ్ల అనుబంధంగా రాఖీలు కడితే అది నేరమా..? పోలీస్ కోర్టర్స్ లో విందులు చిందుల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారా..? నీవు నిరూపించగలవా..? అలాంటి విందులు చిందులు చేసే అలవాటు గాని సంస్కృతి గాని మా కాంగ్రెస్ పార్టీకి లేదు.. ఎక్కడో హైదరాబాదులో పని చేసుకునే నీకు ఇక్కడ ఇంత అవినీతి జరుగుతుంటే నీకు తెలిసినంతగా ఇక్కడున్న పోలీస్ ఉన్నతాధికారులకు ఎందుకు తెలియలేదు పోలీస్ నిఘా వ్యవస్థ ఏమైంది..? విజయ్ సాధు రాసిన రాతల్లో నిజం ఉంటే ఎస్సై పై ఆరోజు ఎందుకు చర్యలు తీసుకోలేదు వారు బదిలీ అయిన తర్వాత ఇప్పుడు ఎందుకు ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి దీని వెనక ఉండి నడిపిస్తున్న.. రాపిస్తున్న కనిపించని నాలుగో గుంట నక్క ఎవరు..? ఒక మహిళ ఎస్సై మధిర లో పనిచేస్తున్నప్పుడు ప్రశ్నించి రాయటం చేతకాక వారు బదిలీ అయిన తర్వాత అవాస్తవాలు రాస్తూ దాంట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల కు ఆపాదిస్తూ నిరాధారమైన వార్త రాయటం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా విజయ్ సాధు రాసిన రాతల్లో వాస్తవం ఏమిటో పోలీసు ఉన్నత అధికారులు నిగ్గదీల్చాలని అసత్యం అయితే ఆ వెంటనే అతనిపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ షేక్ జహంగీర్, ఆవుల కిరణ్ కోటా దేవిడ్ మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రగిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజినీకి కళ్యాణ మహోత్సవ వేడుకకు ఆహ్వానం

పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంస్థ వ్యవస్థాపకులు పల్నాటి నరేష్ నేత ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు.. పల్నాటి యాదయ్య కుమారుడి పెళ్లి సందర్భంగా.. ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని కి కళ్యాణ మహోత్సవ వేడుకకు రావాలని శుభలేఖను అందజేయడం జరిగింది

# నేడు మంచిర్యాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి అదిలాబాద్-మెదక్ - నిజామాబాద్-కరీంనగర్- పట్టభద్రుల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వి. నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మధ్యాహ్నం 01.00 గం. లకు మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించే పట్టభద్రుల సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు ,స్త్రీ శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హాజరవుతారని ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు



# నూతన గృహప్రవేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ .

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23,కొండమల్లేపల్లి.

నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ గారు.కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ పాండు నాయక్ గారి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ గారుఈ కార్యక్రమంలో పలువురు పాల్గోన్నారు.....

# డా. పోతుగంటి వీరాచారికి జాతీయ సాహితీ ప్రతిభ పురస్కారం

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 23) సూర్యాపేట:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 144 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సంస్కృతి సామాజిక సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని విశిష్టతను ప్రతిబింబించేలా తెలుగు భాష వికాసానికి దోహదపడే సాహిత్య సదస్సును కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలోసూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత,సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి పాల్గొని ఉమ్మడి కుటుంబమే ఉదయించే కిరణం అన్న శీర్షికతో కవిత గానం చేశారు.ఈ కార్యక్రమంలో వీరాచారిని, అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి,జాతీయ మహిళ అధ్యక్షురాలు చిట్టే లలిత, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అవధాన కవి తాళ్లూరి పంచాక్షరయ్య, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా జాతీయ సాహితీ ప్రతిభ పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ,జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పలువురు కవులు, నాగలక్ష్మి, మంజు భార్గవి, పుసోజుపద్మ, చిట్యాల ఉపేందర్, మాదుగుల జార్జ్ కుమార్, శివరాత్రి వెంకన్న, తదితరులు వీరాచారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 23 (ప్రజాగొంతుక):



కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి బీసీ రేజర్వేషన్ల ప్రక్రియను మొదలు పెట్టినందుకు సీఎం.ఏ.రేవంత్ రెడ్డి ,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కి, మంత్రులు భట్టి విక్రమార్క ,పొన్నం ప్రభాకర్ లకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ధన్యవాదాలు తెలిపారు . హైదరాబాద్ బేగంపేటలోని పూలే భవన్ లో శనివారం సీఎం రేవంత్ రెడ్డి ,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియిజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి మెంబర్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగదీశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూసోనియమ్మా,రాహుల్ గాంధీ అశీసులతో రేవంత్ రెడ్డి పాలన సాఫీగా సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం మలి విడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రేజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు,స్థానిక ఎన్నికలలో రేజర్వేషన్లు అమలు చేస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే కులగణన జరగడం గమనార్హం.తెలంగాణ ను అదర్శంగా తీస్కొని కేంద్రం సైతం కుల గణన పై ఆలోచించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..




# జయశ్రీ కి నివాళులర్పించినకేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వారి వెంట వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సెరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా గారు మరియు ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు%ా

# హాఫీజ్ పెట్ లో పార్కులను సందర్శించిన జనసేన పార్టీ ఇంచార్జి కె.మాధవరెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 23 (ప్రజాగొంతుక):




నమస్తే శేరిలింగంపల్లి కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మొదటి రోజు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ లోని పార్కుల సందర్శించి ,కాలనీ వాసులు, స్థానికులతో జనసేన పార్టీ ఇంచార్జ్ డా.మాధవరెడ్డిచర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కుల్లో చెత్తాచెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డ్ లా మారిపోయాయని దీంతో స్థానికులు దోమలతోనూ ఇబ్బంది పడడమే కాకుండా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉండడం, విశ్రాంతి తీసుకునే ఉద్యానవనాలు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. పార్కుల విషయాల్లో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక కార్పొరేటర్ దృష్టి పెట్టాలని జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉన్న ఈ పార్కులను వెంటనే ఉపయోగకరంగా చేయాలని తద్వారా కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ నిరంజన్ , చందా నగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉలిసి శ్రీనివాస్ రావు , కొండాపూర్ డివిజన్ సుధాకర్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, వివిధ కో ఆర్డినేటర్ లు, నాయకులు, జన సైనికులు, కాలనీ వాసులు ,పాల్గొన్నారు.



# గురుకుల ఎగ్జామ్ రాయడానికి వెళుతున్న తోమాలపల్లి విద్యార్థులు

ప్రజా గొంతుక పెబ్బేరు : పెబ్బేరు మండలం తోమాలపల్లి విద్యార్థులు6వ. తరగతి ప్రగతి విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు గురుకుల ఎగ్జామ్ రాయడానికి వెళు తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెబ్బేరు:



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఎద్దుల రాజేశ్వర్, చంద్రకళ వారి ప్రథమ పుత్రిక సుష్మ గౌతమ రాజు ల వివాహం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి వారు విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, జిల్లా బిసి సేల్ నాయకులు రాములు యాదవ్, యువ నాయకులు విజయ్, రాజు కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# డాక్టర్ పాస్టర్ లాకు నాయక్ రేణుక దంపతులను సన్మానించిన

శ్రీ చైతన్య అకాడమీ డైరెక్టర్ ఎల్ నాగేశ్వరరావు నాయక్

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 23) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పాస్టర్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ లాకు నాయక్, రేణుక దంపతులకు బాప్టిస్ట్ ఫారం మిషన్ సొసైటీ ద్వారా ఇటీవల డాక్టరేట్ రావడంతో జిల్లా కేంద్రంలోని బీబీ గూడెంలో డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ చైతన్య అకాడమీ డైరెక్టర్ ఎల్, నాగేశ్వరరావు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీచ్ ఇండియా సంస్థ ద్వారా గత 26 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వలన ఆయన సేవలను గుర్తించి డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు వృద్ధులకు అండగా ఉంటూ ఎన్నో సామాజిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ -ట్రాక్ రికార్డ్ ..

ఇండియాలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క ప్రజా నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ...

ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి(నవీన్):



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాధించిన విజయాలు - ఫలితాలు...1) ఎస్సీ వర్గీకరణ - సక్సెస్ - 2)ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ -సక్సెస్3) హృద్రోగ చిన్నారుల ఉచిత ఆపరేషన్ - సక్సెస్ 4) ఆరోగ్యశ్రీ - సక్సెస్..5) వికలాంగుల పెన్షన్లు - సక్సెస్ 6) వృద్ధులు , వితంతువుల పెన్షన్లు - సక్సెస్ 7)రేషన్ కోటా బియ్యం పెంపు - సక్సెస్ 8) తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం -సక్సెస్.9) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పరిరక్షణ - సక్సెస్ 10) అత్యాచారాల నిరోధక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు - సక్సెస్ ఈ పది అరుదైన అద్భుతమైన ఉద్యమ ఘట్టాలు...ఫలితాలు:- - లబ్దిదారులు1) ఎస్సీ వర్గీకరణ సాధించడం వల్ల 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి,లక్ష మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు లభించాయి.2) ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు సాధించడం వల్ల వేలాది మంది దళిత గిరిజన ఉద్యోగస్తులు తమ శాఖల్లో పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారు.3) గుండె జబ్బుల చిన్నారుల పోరాటం ద్వారా ప్రభుత్వం ద్వారా 2 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆపరేషన్ లు జరిగాయి.రెండు లక్షల మంది చిన్నారుల ప్రాణాలు నిలబడ్డాయి....4) ఆరోగ్యశ్రీ ద్వారా 9 కోట్ల మంది నిరుపేద తెలుగు ప్రజలకు లబ్ది చేకూరుతుంది. కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందడంతో పాటు ప్రాణాలు కాపాడుకొని ఆరోగ్య భద్రతను పొందుతున్నారు.5) వికలాంగుల పెన్షన్ ల సాధించడం ద్వారా తెలంగాణలో 8 లక్షల ఆంధ్ర ప్రదేశ్ లో 12 లక్షల మంది వికలాంగులకు లబ్ది చేకూరింది .దాదాపూ 20 లక్షల మంది ఆత్మగౌరవంతో పెన్షన్ పొందుతూ గౌరవంగా జీవించే ఉన్నత స్థితి కలిగింది.6) వృద్ధులు, వితంతువుల పెన్షన్ ల ద్వారా తెలంగాణలో 30 లక్షల మందికి ,ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 40 లక్షల మంది మొత్తం 70 లక్షల మంది వృద్ధులు, వితంతువులు పెరిగిన పెన్షన్లు అందుకొని లబ్ది పొందారు.. ఇతరుల మీద అధారపడకుండా గౌరవంతో జీవిస్తున్నారు.7) తెల్ల రేషన్ కార్డు ద్వారా బియ్యం కోటా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 3 కోట్ల 38 లక్షల నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరింది.. పేద వాడికి కడుపు నిండా మెతుకుకు ఉపయోగపడింది.8) తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం జరిగిన పోరాటం వల్ల సుమారు 500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది..దాని వల్ల కుటుంబానికి 10 లక్షల డబ్బుతో పాటు ఒకరికి ఉద్యోగం,మూడు ఎకరాల భూమి లభించింది.అమరుల త్యాగం వృథాగా పోలేదు,ఎవరి మీద ఆధారపడకుండా వారి కుటుంబాలు గౌరవంగా జీవించే స్థితి కలిగింది.9) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం వల్ల దేశ వ్యాప్తంగా కోట్లాది మంది దళిత గిరిజన ప్రజలు సాంఘిక భద్రతను పొందుతున్నారు.అగ్రకుల అహంకార శక్తుల నుండి రక్షణ కోసం పురుడుపోసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కొన్ని కుట్రల జరిగి ప్రమాదంలో పడితే జాతీయ స్థాయిలో ఉద్యమం చేసి పరిరక్షించడం జరిగింది.10) తెలంగాణ రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న హత్యలు అత్యాచారాలను నిరోధించడానికి పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఫలితంగా 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయి.దాని వల్ల హత్యలకు అత్యాచారాలు గురైన వందలాది మంది మహిళలకు న్యాయం జరిగింది. దోషులకు శిక్షలు పడ్డాయి. మహిళలకు సాంఘిక భద్రత కలిగింది.ఇరవై ఏళ్ల క్రితం రద్దు కాబడిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తిరిగి డిల్లి స్థాయిలో పోరాడి మళ్ళీ సాధించడం జరిగింది.దాని ఫలాలు వంద తరాలకు అందబోతున్నాయి.ఇలా చెప్పుకుంటే అనేక పోరాటాలు , అనేక ఫలితాలు ఉన్నాయి.అందులో ప్రధాన ఘట్టాలను మాత్రమే పైన పేర్కొనబడినవి.గత ముప్పై ఏళ్ల కాలంలో ఎంచుకున్న అంశం మీద నిర్ణయం తీసుకొని, దాని సాధనకు కార్యాచరణ చేపట్టి,ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేసి ప్రతి డిమాండ్ ను సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ ది...మంద కృష్ణ మాదిగ ఒక్కసారి టార్గెట్ పెట్టుకున్నాడంటే సాధించదాక వదిలిపెట్టలేదు..అందుకే ఇండియాలో వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ ..మంద కృష్ణ మాదిగ చేతిలో అధికారం లేదు,పదవీ లేదు,కానీ కేవలం ఉద్యమ శక్తితోనే కోట్లాది మంది ప్రజలకు లబ్ది చేకూర్చాడు.కులంతో,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ నాయకత్వానిది..నేటి ఆధునిక భారతదేశంలో ఉద్యమ శక్తితో,పోరాట పటిమతో ఎన్నో విజయాలు సాధించి,వాటి ఫలాలు కోట్లాది ప్రజలకు అందించిన ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ మాత్రమే.....ఇలాంటి చరిత్రకు పద్మశ్రీ ఒక ఉపశమనం మాత్రమే....ఈ చరితకు,ఈ ఘనతకు దక్కాల్సింది,చెందాల్సింది ఎంతో ఉంది......ప్రజలు ఆ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని ఆశిస్తున్నాం...

## నాణ్యత లేని మాంసం విక్రయాలు

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 23 ప్రజా గొంతుక న్యూస్



మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మాంసం విక్రయ దారులు నాణ్యతలేని మాంసం విక్రయిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. గత వారం క్రితం ఓ వినియోగదారుడు మాంసం తీసుకెళ్లి వండుతుండగా బురుగు రావడంతో అనుమానంతో పరిశీలించగా వాసన వచ్చిందని ఇదేమని విక్రయదారుడిని అడగగా నీ డబ్బులు వాపస్ ఇస్తానని దురుసుగా మాట్లాడారు. ఆదివారం రంజాన్ అలీ అనే వినియోగదారుడు రెండు కిలోలు మటన్ తీసుకున్నాడు. అనుమానం వచ్చి మళ్లీ తూకం వేయగా కిలో కు 50 నుంచి 100 గ్రాములు తక్కువగా వచ్చిందని తెలిపాడు. అధికారులు ఎప్పుడూ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని దీంతో వ్యాపారులు ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారని, మాంసం ప్రియులకు జేబులకు చిల్లులు పెడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.దురుసుగా ప్రవర్తిస్తున్నారు.మాంసం వ్యాపారులు నాణ్యతలేని మటన్ విక్రయిస్తు ప్రజారోగ్యం తో చెలగాటమాడుతున్నారు. తూకం కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. కిలో కు 50 నుంచి 100 గ్రాములు తక్కువ ఇస్తున్నారు. ఇదేమని అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. రంజాన్ అలీ, మహమ్మదాబాద్.

## స్నేహితుడి ఆత్మ శాంతించాలని పేదలకు అన్నదానం చేసిన స్నేహితుడు

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(రుద్రంపూర్ )కన్నవాళ్లు చనిపోతేనే భారంగా బావించి వారి దశదినకర్మలకు వంతులు వేసుకొని పంచుకునే ప్రభుద్దులున్న ఈ రోజుల్లో తన మిత్రుడు చనిపోతే అతని ఆత్మ శాంతించాలని పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ మార్కెట్ సెంటర్లో నిర్వహించి తన స్నేహితుడిపై తన ప్రేమను మాటల్లోకాకుండా చేతల్లో చేసి చూపించాడు. మిత్రుడు, వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నివసించే చింతమల్ల రవి పుష్పరాజ్ 54 (సింగ్) గత కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అదే ప్రాంతానికి చెందిన మృతుడి మిత్రుడు మాజీ సింగరేణి కార్మికుడు గుండు మల్లేష్ తాను క్యాన్సర్ తో బాధపడుతున్న సమయంలో తనకు సేవ చేసిన విశ్వాసాన్ని మరిచిపోకుండా తన చిన్ననాటి మిత్రుడి జ్ఞాపకం ఉంచుకొని బాధ్యతగా తన మిత్రుడి కోసం ఏదైన చేయాలని పది మంది పేదలకు పట్టడన్నం పెట్టాలని తన స్నేహితుడి పేరుమీద అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించాడు. ఇతను చేసిన పనిని అభినందించి రుద్రంపూర్ మాజీ ఎంపీటిపీ పరమేష్ ఆధ్వర్యంలో మల్లేష్ సన్మానించారు. స్నేహం అంటే ఇదేరా అనే విధంగా బాధ్యతతో కేవలం ఏ బంధం లేకపోయినా బాధ్యతతో దూరమైన మిత్రుడికోసం చేసిన పనితో ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలుకొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కోరి అరె నాగభూషణం, ఉమర్, గుండు రాజేష్, బొమ్మకంటి మధుకర్, రాజు, రాజేష్, వీరస్వామి, జాఫర్, నెమళ్ళ వినయ్, బిఆర్ఎస్ నాయుకులు బాచిరెడ్డి, వివిధ పార్టీల నాయకులం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 23) సూర్యాపేట:





జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఆదివారం రోజు, జనవిజ్ఞాన వేదిక సూర్యాపేట సైన్స్ ఫోరం మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు మాట్లాడుతూ,జిల్లా నలుమూలల నుండి ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల లోని ఆరు నుండి పదవ తరగతులకు చెందిన 562 మంది విద్యార్థులు ఈ టెస్ట్ కు హాజరైనరని తెలిపారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి విచ్చేసిన ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ తాటి చంద్రశేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ బాబు నిర్వహించిన సైన్స్ షో విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంతం అవశ్యకతను జెవివి రాష్ట్ర బాధ్యులు పి.వి దుర్గాప్రసాద్ వివరించారు. తరగతి వారీగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ఫిబ్రవరి 28వ తేదీ నిర్వహించే నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ లో అందజేయున్నట్లు ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, మారం నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, సునీత, అంకెల మామయ్య చంద్రయ్య, సురేష్ కుమార్, కృష్ణయ్య, క్రాంతి కుమార్ మురళీకృష్ణ, మోడల్ స్కూల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలోశ్రీ సంత్ గాడ్గే మహారాజ్‌లి 149వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఆయన చిత్ర పటానికిపూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సామజిక వేత్త, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిశ్రీ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గాడ్గే బాబాసుప్రఖ్యతుడైన సంఘ సంస్కర్త, సంచార బిక్షవు గ్రామాలలో శుభ్రత, తోటి వారికి సహాయపడే లక్షణం, సేవా వంటి కార్యక్రమము లను చేస్తూ ఆధ్యాత్మిక చైతన్య%శీ%, స్వచ్ఛత ఉద్యమం, కుల నిర్మూలన, విద్యా దానం వంటి కార్యక్రమాలను విస్తృతముగా ప్రచారం చేశారు.మహాత్మా జ్యోతి రావ్ పూలేగారి అనంతరం అత్యంత సామజిక కార్యకర్తగా పేరు పొందారూ, ఈయనను ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు సేవా భావంతో ముందుకు నడవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘంనాయకులు చోళ్ళేటి భాస్కర చారి, లౌద్య బాషా నాయక్, కూరెళ్ల కృష్ణ చారి, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను ఆర్మీ, పున్న వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, మేర సంఘం గణేష్, హరి, గోపి నాయక్, సుధాకర్, మేధర సంఘం వెంకటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా బజ్జురి దయాకర్ నియామకం

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 23) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా సూర్యాపేటకు చెందిన వ్యాపారవేత్త బజ్జురి దయాకర్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేటలోని సంఘ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యుల ఐక్యత సంఘ బలోపేతం కొరకు కృషి చేస్తానని దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి పేరూరు అశోక్, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్,మాజీ అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు మాజీ ప్రధాన కార్యదర్శి బండారు రాజా, తప్పీ గాంధీ, బజ్జూరి శ్రీనివాస్ , కోదాడ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# మృతి చెందిన డిఎల్ఆర్ కార్మికుల కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 23 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(రుద్రంపూర్ )ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో ఆర్ సి హెచ్ పి లోని సింగరేణి కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు ఎప్పుడు ముందు ఉంటారని చెప్పడంలో ఏలాంటి సందేహం లేదని మానవత్వానికి నిలువుటద్దం మా ఉద్యోగులని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి హెచ్ పి, హెచ్ ఓ డి కరిముల్లా అన్నారు ఆర్ సి హెచ్ పి లో యాడ్ క్లీనింగ్ డిఎల్ఆర్ కార్మికుడిగా విధులు నిర్వహించిన సీతంపేట బంజరకు చెందిన బానోత్ వీరు ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉండాలని భావించి ఆర్ సి హెచ్ పి లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు తమ వంతుగా నగదును వారి కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో 30 వేల రూపాయల నగదును స్వచ్ఛందంగా పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ ఈగ క్రాంతి, అంతోటి నాగేశ్వరరావు, సోలా నాగేశ్వరరావు, శంకర్ బాబు కాంటాక్ట్ కార్మికులు మోతిలాల్, రమేష్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తోందని ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద నేనే కుర్చీ వేసుకోని కూర్చుంటా.. ఎవడు ఆపుతాడో చూస్తా.. టన్నెల్ పూర్తి చేసి శ్రీశైలం నుంచి నీళు తెస్తా.. అని, 2014 నల్గొండ ఎన్‌జీ కాలేజీలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ క్యాంపెయిన్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడారని గుర్తుకు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి పని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మీరు ప్రాజెక్టు పని చేసుంటే ఈ ప్రమాదం జరగకపోయేదని అభిప్రాయపడ్డారు. ఈ నిర్లక్ష్యం వల్లనే ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి మాజీ సీఎం కేసీఆర్ కారణం అయ్యారని అయన ఆరోపించారు. గత పదేండ్లలో ఎస్ఎల్‌బీసీని కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కానీ నేడు ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి గురైన వ్యక్తులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, తెలంగాణలోని శ్రీశైలం ఎడమగట్టు కాలువ (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ - ఎస్ఎల్బిసి) సొరంగంలో శనివారం భారీ ప్రమాదం జరిగింది. అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామం వద్ద ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులకు గాయాలు కాగా.. 8 మంది సొరంగం లోపలే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బలగాలు తీవ్ర కృషి చేస్తున్నాయి.

# ఆ ఎనిమిది మంది సురక్షితంగా తిరిగి రావాలని పూజలు

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




శ్రీశైల మల్లన్న.. బతుకుతెరువును వెతుక్కుంటూ.. మీ సన్నిధికి వచ్చి పనులు చేసుకుంటూ అనుకోని ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని కాపాడి..వారిని ప్రాణాలతో తిరిగి వచ్చేలా చూడు స్వామి అంటూ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ శ్రీశైలం మల్లికార్జున స్వామిని వేడుకున్నారు.

# చికెన్ మేళా భారీగా హాజరైన జనం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు వద్ద చికెన్,ఎగ్ మేళా నిర్వహించారు. వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించగా భారీగా ప్రజలు హాజరయ్యారు. దాదాపు 500 కిలోల ఉడికించిన చికెను ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాడుప్ల కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే ఎలాంటి వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ సంస్థ తెలంగాణ ఇన్చార్జి సెంథిల్ కుమార్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్ రెడ్డి,ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎనిమిది మంది సురక్షితంగా తిరిగి రావాలని పూజలు

సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



శ్రీశైల మల్లన్న.. బతుకుతెరువును వెతుక్కుంటూ.. మీ సన్నిధికి వచ్చి పనులు చేసుకుంటూ అనుకోని ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని కాపాడి..వారిని ప్రాణాలతో తిరిగి వచ్చేలా చూడు స్వామి అంటూ సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి శ్రీశైలం మల్లికార్జున స్వామిని వేడుకున్నారు.

# బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ప్రారంబోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛంను అందజేసి, సన్నాయి స్వరాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఆహ్వానించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.



# ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో దుగ్గొండి మండలం కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మట్ట రమేష్ కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగరబోయిన చిన్న నరసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గుడిపల్లి ధర్మారెడ్డి, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య, నల్లబెల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీరామోజు ప్రభాకరాచారి , నాచినపల్లి మాజీ ఎంపీటీసీ మట్ట రాజు , కాంగ్రెస్ నాయకులు చెన్నూరి అచ్చిరెడ్డి, కాసు మహేందర్, పొదిళ్ల సాగర్, కాసు రమేష్, కోరే రాజేష్, అమ్మ రోహిత్, కొలుగూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో భక్తులకు ఏర్పాట్లు

### ఆలయ ఈవో చంద్రశేఖర్

ప్రజాగొంతుక (పాపన్నపేట,ఫిబ్రవరి 23)మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానంలో జరిగే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు చేస్తునట్లు ఆదివారం ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేశామని,మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వసతులు కల్పించామన్నారు.భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు తిరుగుతయాని,మహా వన జాతరకు భక్తులు విచ్చేసి వనదుర్గమ్మను దర్శించుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీస్,పంచాయతీ రాజ్,విద్యుత్ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



## ఆడబిడ్డ వివాహానికి జంగిటి విద్యనాథ్ సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో అమ్మ నాన్న లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి పెద్దదిక్కు గా అన్నగా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో అల్వాల మధు కరుణ కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందగా తల్లిదండ్రులు లేని ఆడబిడ్డ వివాహానికి సహాయం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ ను కోరగా వెంటనే చలించి, తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్ కు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసారాజశేఖర్, అల్వాల నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, గుర్రపు బాలరాజు, ఎద్దు నాగయ్య, కూరాకుల రవి, కురాకుల సుభాష్, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక/మర్రిగూడ మండలంమర్రిగూడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న ఆధ్వర్యంలో ఈరోజు మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఏపీ సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో గుంటకండ జగదీష్ రెడ్డిని ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల యాదయ్య, ఉపాధ్యక్షులు వీరమల్ల మల్లేష్, పోలే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు టిపిటిఎఫ్ సంఘం కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్ సి ఇస్తామంటె 30% సాధించడంలో తాను ప్రధాన పాత్ర పోషించానని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించినట్లు చెప్పారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ రామ నరసయ్య టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు , పుప్పాల వీరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి , సిహెచ్ భిక్షం రాష్ట్ర కౌన్సిలర్, కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు,ఎం పూర్ణచంద్రరావు , ఎన్ సోమయ్య, ఎస్ అనిల్ కుమార్, జే యాకయ్య, పి శ్రీనివాసరెడ్డి, జి వెంకటయ్య, బి ఆడం, ఎన్ నాగేశ్వరరావు, బి రమేష్, సిహెచ్ రమేష్, కే పాండురంగ చారి, కే జ్యోతి, సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఏ జనార్దన్ రావు, సాంబయ్య, ఆర్ సీనయ్య, ఆర్ శీను, ఏ సీనయ్య, కరుణాకర్ రెడ్డి, దయాకర్ ,రాంజీ , ఆనంద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు జోలికొస్తే ఖబర్దార్ జగదీష్ రెడ్డి



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో టిడిపి పార్టీ జనగామ ఇన్చార్జ్ రామీని హరీష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రావణ బోయిన బాల్ నరసయ్య గౌడ్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జగదీష్ రెడ్డిని ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు.

## ఆడబిడ్డ వివాహనికి ఎమ్మెల్యే కానుక అందజేత...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో తల్లిదండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో అల్వాల మధు కరుణ కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందగా తల్లిదండ్రులు లేని ఆడబిడ్డ వివాహానికి సహాయం కావాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి సమాచారం తెలియజేయగా వెంటనే 5000 రూపాయలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.